విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 11, ఆగష్టు - 2024 | 8 పేజీలు

ప్రసిద్ధ నాటక కర్త 'పల్లేటి' ఇక లేరు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వందలాది నాటకాలు రాసి మన జిల్లా కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన పల్లేటి లక్ష్మీ కులశేఖర్ శుక్రవారం రాత్రి 10.30 నిమిషాలకు పరమ పదించారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్య క్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి,నాటక రంగ కళాకారులు శనివారం మధ్యాహ్నం కడపలో ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు.కథలు, కథానికలు,నవలలు,కవితలు, గేయా లు, వ్యాసాలు, నాటకాలు, నాటికలు,హరికథలు, బుర్ర కథలు, ఒగ్గు కథలు,నృత్య నాటికలు,కావ్యాలు, టీవీ నాటికలు, టీవీ సీరియల్స్, సినిమాలు, రేడియో నాటికలు, పాటలు, పద్యాలు- ఇలా ఎన్నో ప్రక్రియల్లో నైపుణ్యం చూపిన పల్లెటి లక్ష్మీ కులశేఖర్ మరణం నాటక రంగానికి తీరని లోటన్నారు.1954 డిసెంబర్ 3వ తేదీన కడప జిల్లా రాయచోటి తాలూకా గడికోట గ్రామంలో లక్ష్మీ కులశేఖర్ జన్మించారు. అయన 250కి పైగా పౌరా ణిక, చారిత్రక, సాంఘిక నాటకాలను సమ ప్రతిభతో రాశారు.నంది నాటక పోటీల్లో బహుమతులు గెలుచు కున్న ఘనత పల్లేటికే దక్కుతుందన్నారు.నాటక రంగ మిత్రులు సవేరా వెంకటయ్య, వలసిగాండ్ల సుధాకర్, వలసిగాగాండ్ల సుబ్బరాయుడు, మాచిరాజు రమణయ్య, వెల్లాల వెంకటేశ్వరాచారి తదితరులు పల్లేటి లక్ష్మీ కుల శేఖర్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

రైతుల శ్రేయస్సే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం

అవుకు నుండి గండికోటకు నీరు విడుదల

కృష్ణమ్మ జలహారతి ఇచ్చిన నేతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కృష్ణాజలాలు, అవుకు రిజర్వాయర్ చేరిన నేపథ్యంలో శనివారం అక్కడి నుండి గండికోట ప్రాజెక్టుకు నీటిని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కృష్ణమ్మకు హారతి ఇచ్చారు. గాలేరు-నగరి సుజలస్రవంతి కాలువ ద్వారా కృష్ణా జలాలు పరవళ్లు తొక్కాయి. రైతుల శ్రేయస్సే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని నేతలు పేర్కొన్నారు. రాయలసీమ రైతాంగానికి సాగునీరు అందించడం ద్వారా పంటలను పరిరక్షించడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి, జేసీ అదితి సింగ్, పాల్గొన్నారు.

కడప జిల్లాకు క్రిష్ణమ్మ పరవళ్ళు

గంగ,గండికోటలకు జల సవ్వడులు..తెలుగుగంగ యస్ ఆర్ -1వద్ద జలహారతి.

అవుకు నుంచి గండికోటకు 11500 క్యూసెక్కుల నీరు విడుదల ..

నేటి సాయంత్రానికి గండికోటకు క్రిష్ణా జలాలు..రైతుల్లో చిగిరిస్తున్న ఆశలు.

వైయస్సార్ కడపజిల్లాకు కృష్ణా జలాలు పరువళ్ళు తొక్కుతున్నాయి.కృష్ణా జలాల ఆధారంగా నిర్మించిన ప్రధాన ప్రాజె క్టులైన తెలుగు గంగ, గండికోట కాలువల ద్వారా సవ్వడి చేసుకుంటూ కృష్ణమ్మ పరు వళ్ళు పెడుతోంది. ఇప్పటికే కర్నూలు జిల్లాలోని వెలుగోడు నుంచి కృష్ణ జలాలు తెలుగంగలో అంతర్భాగ ప్రాజె క్టుల్లో ఒక టైన సబ్సిడరీ రిజర్వాయర్ (ఎస్ ఆర్-1)కుచేరుకొని అక్కడనుండి ఎస్ఆర్-2 కు విడుదలయ్యాయి. (వివరాలు మెయిన్‌లో)

-కడప విశాలాంధ్ర బ్యూరో

అగ్ని ప్రమాద భాదితులను అదుకుంటాం

రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హామీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ప్యారడైజ్ సినీమా థియేటర్ దగ్గర శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో విద్యుత్ షార్ట్ సర్యూట్ కారణంగా సి సిద్దయ్యకు చెందిన టిఫెన్ సెంటర్,చంగయ్య, సంజీవరెడ్డికి చెందిన కూలింగ్ షాపు లోని విలువైన సామాగ్రి అంతా కాలిపోయి నష్టపోయారు. స్థానిక కూటమి నాయకుల ద్వారా సమాచారం అందుకున్న కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. తక్షణం ఎన్ఫోర్స్మెంట్ డిటి ఇంఛార్జి తహశీల్దార్ రెడ్డి ప్రసాద్ అర్ఐ రాజశేఖర్ ను పిలిపించి అగ్నిప్రమాద భాదితులకు ప్రత్యామ్నాయ పరిహారం అందిం చాలని ఎమ్మెల్యే రెవిన్యూ సిబ్బందిని అదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు మేము అండగా ఉంటాం ఆందోళన చెందవద్దని భాదితులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన పరిహారం మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, టిడిపి మండల అధ్యక్షులు కొమ్మా శివ, జోగినేని మణి, వరకూటి నాగరాజ, గిద్దలూరు భాను ప్రకాష్, అరవింద్, అరవ నాని తదితరులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు. అగ్ని ప్రమాద సంఘటన తెలుసుకున్న ఫైర్ ఆఫీసర్ సిబ్బంది పి వెంకట సుబ్బయ్య,బి నవీన్ కుమార్, మునేనాయక్,కె పవన్ కుమార్ రెడ్డి హుటాహుటిన ఫైరింజన్ తో వెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు.లక్ష నష్టం జరిగి ఉంటుందని ఫైర్ అదికారులు అంచనా వేశారు.

అంతర్జాతీయ క్రీడాకారునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అంతర్జాతీయ వాల్ బాల్ క్రీడాకారుడు తలారి నరసింహారావును ఎస్టీయు నాయకులు, ఉపా ధ్యాయులు పి.రాజారెడ్డి, ఎన్.నటరాజ్ సన్మానించి, రూ.10వేలు నగదు ప్రోత్సాహకం అందజేశారురు. శనివారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్‌లో జరిగిన రీజనల్ కార్యవర్గ సమావేశంలో కాశినాయన మం డలం నాయునిపల్లె గ్రామానికి చెందిన నరసింహారావును సన్మానించిన తదనంతరం ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ,మన ప్రాంతంలో అంతర్జాతీయస్థాయి క్రీడాకారుడు తయారుకావడం మనందరికీ గర్వకారణమన్నారు. సినిమాలు, షికార్లు, మొబైల్స్‌తో కాలం వెళ్లదీస్తున్న నేటి యువత నరసింహారావును ఆద ర్శంగా తీసుకుని ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలన్నారు.చదువుతో పాటు క్రీడలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నరసింహారావు లాంటి వారు దేశానికి అవసరమన్నారు. మారుమూల గ్రామంలో పుట్టి అంతర్జాతీయస్థాయికి ఎదగడం గొప్పవిషయమన్నారు. త్వరలో నేపాల్ లో జరగనున్న అంతర్జాతీయ వాల్‌బాల్ పోటీలలో పాల్గొనడానికి తోడ్పాటుగా ఆర్థికసహాయం చేసిన రాజారెడ్డి,నటరాజ్ అభినంద నీయులన్నారు.అంతర్జాతీయ పోటీలలో రాణించి మన ప్రాంతానికి మంచిపేరు తేవాలన్నారు. క్రీడాకారుడు నరసింహారావు మాట్లాడుతూ క్రీడల పట్ల నాకు ఉన్న ఆసక్తిని గమనించిన నాతల్లిదండ్రుల ప్రోత్సా హంతో వాల్‌బాల్‌లో రాణిస్తున్నానన్నారు.తనది పేద కుటుంబం అని, ప్రభుత్వం సహకారం అందిస్తే జిల్లాకు,రాష్ట్రానికి,దేశానికి కూడా మంచి పేరు తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్య క్రమంలో నరసింహారావు తండ్రి,ఎస్టీయు నాయకులు పాల్గొన్నారు.

25 నుంచి సమ్మె చేపడుతున్నట్లు సూపరిడెంట్‌కు సమ్మె నోటీస్ అందజేత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆగస్టు 25వ తేదీ నుంచి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది సమ్మె చేపడుతున్నట్లు మెడికల్ సూపర్నెంట్ ఆనంద్ బాబుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ యూనియన్ శానిటేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజమ్మ, ప్రమీలలు మాట్లాడుతూ చైతన్య జ్యోతి సొసైటీ వారు గత ఏడాది కాలంగా సరైన సమయంలో నెల నెలా 5వ తారీఖు లోపల వేతనాలు అందివ్వడం లేదని పెండింగ్‌లో 4నెలల వేతనాలు ఉన్నాయన్నారు. పి.ఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులను అందివ్వడం లేదని అటు ప్రభుత్వాన్ని ఇటు కార్మికులను మోసం చేస్తున్నారని పలుమార్లు మెడికల్ సూపర్నెంట్ వారికి అలాగే స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించుకున్న ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. అదేవిధంగా తిరిగి ఇదే చైతన్య జ్యోతి సొసైటీ వారికే కాంట్రాక్ట్‌ను ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ క్రమంలో సమ్మె తప్ప మరో మార్గం కనబడలేదని కనుక క్లాజ్ 6 (1) ప్రకారం నోటీస్ అందిస్తున్నామని ఆ మేరకు ఆగస్టు 12 నుంచి దశల వారీ కార్యక్రమాలు జరిపి 25 నుంచి నిరవధిక సమ్మెను చేపడతామన్నారు. అసలే రోగాల సీజన్ అని సమ్మెను నివారించడానికి తక్షణం ఉన్నతాధికారులు చైతన్య జ్యోతి సొసైటీపై చర్యలు తీసుకొని మా వేతనాలు అందజేయాలని వారు సూపరిండెంట్‌ను కోరారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ యూనియన్ పట్టణ నాయకులు చెన్నమ్మ, విమల, ప్రభావతి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు మధు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, శ్రీ కృష్ణాలయం కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ శనివారం సందర్భంగా పట్టణంలోని అన్వర్ హాల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 1000మంది పాల్గొన్నారు. పట్టణంలోని నిరాశ్రయులు, పాదాచారులు, యాచకులు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. నిరుపేదలకు, యాచకులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు చల్లా రాజగోపాల్‌ను ఆశీర్వదించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతంపల్లె రమణ, బోడెం ప్రసాద్, బంగి శివ, యేసునాధ రెడ్డి, జయచంద్ర యాదవ్, నల్లం రవిశంకర్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు వరద, ఆదినారాయణ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీలోని సరస్వతి విద్యామందిరం నందు శ్రీ సరస్వతి విద్యా పీఠం అనంతపురం సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేల్ ఖుద్ ఆటల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం, ఆదివారం శ్రీ సరస్వతి విద్యాపీఠం సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించే ఈ పోటీలకు రాయలసీమలోని పలు ప్రాంతాల నుండి సుమారు 600మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందని, ప్రొద్దుటూరు వేదికగా నిర్వహించడం గర్వకారణం అని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఉంతో అవసరం అని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు జాతీయ స్థాయిలో రాణించాలని, విద్యార్థుల శారీరక వికాసానికి జాతీయ క్రీడల్లో నైపుణ్యం

పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం పాఠశాల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఆటల పోటీలు నిర్వహించడం సరస్వతి విద్యామందిర్ విద్యాసంస్థలకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి, ప్రొద్దుటూరు సరస్వతి విద్యామందిర్ కరస్పాండెంట్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం.. నియంత్రణ చర్యలు శూన్యం

విశాలాంధ్ర-రాయచోటి :అన్నమయ్య జిల్లాలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గడిచిన ఐదేళ్లలో వీటి దాడులు పెరిగిపోవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా అధికారిక లెక్కల ప్రకారం మొత్తం కుక్కల సంతతి సుమారు 1.75 వేలు ఉండగా వీటిలో యాంటీ రేబిస్ టీకాలు వేసిన కుక్కలు 16 వేలు మాత్రమే ఉండడం గమనార్హం. కుక్క కాటుకు గురైన వారి సంఖ్య 4774 మంది కాగా ప్రతిరోజు సరాసరి 12 మంది కుక్కకాటుకు గురవుతున్నారు. జిల్లాలో ఎక్కువగా జిల్లా కేంద్రమైన రాయచోటి, మదనపల్లె ప్రాంతాల్లో కుక్కకాటు కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో వీధి కుక్కల సంతతి అధికారిక లెక్కల ప్రకారం 650 కాగా అంతకు రెండింతలు ఉన్నాయి. గతంలో యానిమల్ కేర్ లాండ్ అనే సంస్థ ద్వారా కుక్కలకు సంతాన నిరోధ శస్త్ర చికిత్సలు నిర్వహించేవారు. యాంటీ రేబిస్ టీకా వేసి ఏ ప్రాంతంలో అయితే కుక్కను పట్టుకున్నారో అదే ప్రాంతంలో తిరిగి నెలరోజులు అనంతరం వదిలిపెట్టేవారు. దీనికోసం ప్రతి కుక్కకు 600 రూపాయలు చెల్లించేవారు. రెండు సంవత్సరాలుగా ఈ ప్రక్రియ నిలిచిపోయింది. రాయచోటి పట్టణంలో శనివారం ఒక పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ దాదాపు 30 మందిని గాయపరిచింది కుక్క కాటుకు గురైన వ్యక్తులు అంతా రాయచోటి ఏరియా ఆసుపత్రికి క్యూ కట్టారు కుక్క కాటుకు వైద్యం చేయించుకోవాలంటే ఒక్కొక్కరికి 10 నుంచి 15 వేల రూపాయలు వరకు ఖర్చవుతుంది. 1998 ముందు పురపాలక సంఘం సిబ్బంది కొంతమంది కర్రలతో వీధి కుక్కలని వెంటాడు చంపేవారు, ఆ తర్వాత జంతు ప్రేమికులు పలు స్వచ్ఛంద సంస్థలు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో వాటిని చంపడం నేరమని తీర్పునిచ్చింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకం ద్వారా వీటి సంతతి నియంత్రణకు శ్రీకారం చుట్టింది. అదే యాంటీ బర్త్ కంట్రోల్ దీని ద్వారా పురపాలక నగరపాలక సంస్థలలో వీధి కుక్కలకు శాస్త్ర చికిత్సలు చేస్తారు. కేవలం సంతాన నిరోధమే కాదు అవి పెద్దగా అరవడం కరవడాన్ని నియంత్రించవచ్చు జిల్లాలో యాంటీ బర్త్ కంట్రోల్ నామమాత్రంగా మాత్రమే మారింది.

నియంత్రణ కమిటీ ఏం చేస్తుందో

శునకాల సంతతి నియంత్రణకు జిల్లా ఉన్నతాధికారులు పురపాలక సంఘాల కమిషనర్లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో కమిటీ ప్రతినెల సమావేశమై చర్చించాల్సి ఉంటుంది ఇప్పటివరకు సమీక్ష లే జరగలేదు రాయచోటి పట్టణం నాయబ్ సాబ్ వీధిలో నెలన్నర క్రితం సారా అనే రెండేళ్ల చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేశాయి. ముఖంపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. బాలిక ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ చేసేందుకు దాదాపు ఒకటిన్నర లక్షల రూపాయలు ఖర్చయిందని బాలుడు తల్లిదండ్రులు చెప్పారు.

కుక్క కరిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు

కుక్క కరిచిన వెంటనే గాయాన్ని పది నుంచి 20 నిమిషాలు కుళాయి కింద శుభ్రం చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రెండు రకాల ఇంజక్షన్లు వేసుకోవాలి. ఒకటి గాయం దగ్గర రెండవది చేతికి ఇంజక్షన్ వేయించుకోవాలి. కుక్క కరిసిన మూడు రోజులకు ఏడు రోజులకు 14 రోజులకు, 28 రోజులకు కచ్చితంగా ఇంజక్షన్ వేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. గాయాన్ని రోజు శుభ్రపరుస్తూ గాయం మానుతుందో లేదో గమనించాలి. గాయం మానకుండా చీము పడుతూ ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని దానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కట్టు కట్టుకుంటూ ఉండాలి, గాయాన్ని ఎటువంటి పరిస్థితుల్లో స్పిరిట్ హైడ్రోజన్ పెరాక్సైడ్ టించర్ లాంటి వాటితో క్లీన్ చేయరాదు. గాయాని కేవలం బాటిల్ నీళ్లతో ఆయింట్మెంట్ రాయాలి. షుగర్ వ్యాధి కలిగిన వ్యక్తులు గాయాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవాలి. గాయం మానేంతవరకు చాలా జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం

రాయచోటి పట్టణంలో చునకాల సంతతి నివారణకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వాసు బాబు తెలిపారు. యానిమల్ కేర్ లాండ్ సంస్థ ద్వారా వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి యాంటీ రేబిస్ టీకా వేసే ప్రక్రియను కొనసాగిస్తాం. త్వరలో యాంటీ బర్త్ కంట్రోల్ కార్యక్రమం ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

ప్రొద్దుటూరుకు నేడు మంత్రి ఫరూక్ రాక

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ లా మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ నేడు ప్రొద్దుటూరుకు విచ్చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ముక్తియార్ స్వగృహంలోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు అంజుమన్

అహలే ఇస్లాం ఆధ్వర్యంలో స్థానిక ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ లా మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డీ ఫరూక్ కు సన్మాన కార్యక్రమం ఉందన్నారు. 1985లో ఎమ్మెల్యేగా ఎన్నికయిన మంత్రి ఫరూక్ గతంలో మంత్రిగా పనిచేసినప్పుడు కూడ ఎన్నో సార్లు ప్రొద్దుటూరుకు రావడం జరిగిందని, మైనార్టీల సమస్యల పట్ల స్పందించి పరిష్కరించారన్నారు. మంత్రి దృష్టికి మసీదులు, ఈద్గా, కబరస్తాన్, అనేక సమస్యలను తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రొద్దుటూరులోని ముస్లిం మైనార్టీ సోదరులు పెద్దఎత్తున పాల్గొని మంత్రి ఫరూక్‌కు ఘనంగా స్వాగతించాలన్నారు.

పల్లేటి కులశేఖర్ మరణం తెలుగు నాటక రంగానికి తీరనిలోటు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రైల్వేకోడూరుకు చెందిన సుప్రసిద్ధ నాటక రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి, కళారత్న పల్లేటి కులశేఖర్ మృతి తెలుగు నాటక రంగానికి తీరని లోటు అని కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తమ సంతాపాన్ని ప్రకటించారు. శుక్రవారం రాత్రి 10గంటలకు గుండెపోటుతో మరణించిన వార్త తనను దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. కులశేఖర్ సాహిత్యంలోని అన్ని ప్రక్రియలో రచనలు చేశారని 66నాటకాలను రచించి పదిసార్లు ఉత్తమ రచయితగా నంది అవార్డులను పొంది తాను రచించిన నాటకాలను 88 మంది నంది అవార్డులను కైవసం చేసుకున్నారన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన కులశేఖర్ ఆరుమంది ముఖ్యమంత్రుల చేత, ముగ్గురు గవర్నర్లచే సత్కారం పొందారని గుర్తుచేసుకున్నారు. రేడియో, టీవీ, సినిమా రంగాలలో అపురూపమైన ప్రతిభను కనబరిచిన పల్లేటి కులశేఖర్ మన జిల్లా వారు కావడం గర్వకారణమన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఉచిత హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికసిత ఫౌండేషన్ సహకారంతో మహిళలకు ఉచిత హ్యాండ్ ఎంబ్రాయిడింగ్(మగ్గం వర్క్)కు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. పట్టణంలోని సూపర్‌బజార్ లోని సాయిదత్త హాస్పిటల్ ఎదురుగా ఉన్న సంస్థలో శిక్షణ ఇస్తారని, 45రోజుల కోర్సుకు ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని వికసిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీదేవి తెలిపారు. దరఖాస్తుల నమోదుకు 91541 95061, 96424 71600 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కరువు.?

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా స్మశాన వాటిక రహదారులు లేక అవస్థలతో పాటులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించకపోవడం పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలేరమ్మ ఆలయ సమీపంలో ఉన్న స్మశాన వాటికకు కనీసం దారి లేకపోవడంతో స్మశాన వాటికి వెళ్లేవారు అవస్థలు పడుతున్నారని రాత్రి వేళల్లో పిండ ప్రధాన పెట్టేందుకు వెళ్లాలన్న గుంతలమిట్టలు కనీసం పరిషత్ ప్రాంతాలలో విద్యుత్ దీపాలు లేకపోవడం ప్రజల అవస్థలు పడుతున్నారని అధికారులు ఎందుకు సమస్యలు పరిష్కరించలేకపోతున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. జోకుపల్లి ఎస్సీ కాలనీ కూడా ఇదే పరిస్థితి ఉందని సోమిరెడ్డి పల్లె స్మశాన వాటికి కూడా దారి లేకపోవడం గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారని కొన్ని గ్రామాలలో కూడా ఇదే పరిస్థితి ఉందని కంప చెట్లు రోడ్లపై అల్లుకొని పోవడం దారి లేక అవస్థలు పడుతున్నారని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో దారి లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని అధికారులు స్పందించి స్మశాన వాటికలకు దారి మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో స్మశాన వాటికలకు కాంపౌండ్ వాళ్ళు విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాల ఆదేశాలు ఇచ్చిన అధికారుల నిర్లక్ష్యమే కారణమని కొన్ని ప్రాంతాలలో దారులు భూకబ్జా లు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు ఉపాధి హామీపథకం ద్వారా మట్టి రోడ్లు కానీ ఏర్పాట్లు చేసి అక్కడున్న కంప చెట్లను తొలగించి శ్మశానవాటికలతో రహదారులు ఏర్పాట్లు చేయాలని జూన్ నెలలో మొదలు కావడంతో వర్షాలు అధికంగా ఉండడం స్మశాన వాటికలకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని ఆ గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

వీధికుక్కల దాడులు.. ప్రాణభయంతో ప్రజలు

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలం సంగంవాండ్ల పల్లి గ్రామం లొ ప్రమాధకరంగా విధికుక్కలు సంచరిస్తున్నాయి ప్రాణభయంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఒకవీధి నుండీ ఇంకొక విధిలోకి పోయి రావాలంటే కుక్కలు ఉంటాయి పొతే కరుస్తాయి పోకుండా వుండడమే మంచిది అని ఒక ఇంటిమనుషులు పక్కవీధి మనుషులను కలవడానికి పట్టపోగులు పోవడానికి బయపడుతున్నారు. ఇక రాత్రులైతే ఇండ్లల్లో నిద్రపోనియటం లేదు ముక్యంగా పిచ్చికుంట్ల ఇండ్లు ఉండేది మూడు కుక్కలు ఉండేది ఇరవై ఇంక పల్లెలో సుమారు నలభై యాభై మొత్తంగా డెబ్భై ఏనభైకుక్కలు ఉన్నాయి. చిన్న పిల్లలు ఆడుకోవడానికి బయటికి వెళితే కుక్కలదగ్గర కరిపించుకోకుండా ఇంటికి వస్తారన్న నమ్మకం లేదు చిన్నపిల్లలను పీక్కతినక ముందే కుక్కలబెడద నుండీ చిన్నపిల్లలను ప్రజలను రక్షించాల్సిన అవసరముంది. సంబంధిత అధికారులు కలగచేసుకొని కుక్కల బెడదనుండీ కాపాడతారని సంగంవాండ్ల పల్లి ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులను మానసికంగా వేధించడం తగదు

విశాలాంధ్ర-రాజంపేట: ప్రత్యేక తరగతుల పేరుతో ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తరగతులు నిర్వహించి విద్యార్థులను మానసికంగా వేధించడం తగదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రెండవ శనివారం సెలవు దినమున తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ మరియు పిపిడిఎస్యు నాయకులు సందర్శించి నిరసన తెలిపి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులను ఇళ్లకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నేటి నాగేశ్వర మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో తరగతులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ ర్యాంకుల కోసం ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు చంగయ్య, ప్రసాద్, మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షులు, కడప మేయర్ కె. సురేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇలియాస్ బి.హెచ్ , సయ్యద్ అక్రమ్ (యూఏఈ) ఆధ్వర్యములో భారీ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బి హెచ్. ఇలియాస్, అక్రమ్ లు మాట్లడుతూ గల్ఫ్ ప్రవాసాంధ్రులు అంటే ప్రత్యేక అభిమానం సామాన్య కార్యకర్తను కూడా గౌరవంతో పలకరించే మంచి మనసున్న నాయకుడు కె. సురేష్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఎల్లా వేళల వారు వారి కుటుంబ సంతోషంగా ఉండాలని భవిష్యత్తులో రాజకీయాలలో ఉన్నత శిఖరాలు అధిష్టించాలని భగవంతుడిని పార్దిస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో యస్. ప్రసాద్ రెడ్డి, రామ్ లక్ష్మణ్, సింధు, రాజా సాహెబ్, షేక్. అన్సార్,బాబు భాయ్, షేక్ గయాజ్, ఉస్మాన్, అన్వర్, అబ్దుల్ రౌఫ్ , షౌకత్, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-రాజంపేట: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సెప్టెంబర్ నెల 1,2,3 తేదీలలో మూడు రోజుల పాటు విశాఖపట్నంలో జరుగనున్న ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ కోరారు. శనివారం రాజంపేట పట్టణంలోని ఏఐటీయూసీ ఆఫీస్ ఆవరణంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో జరుగనున్న ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలలో కార్మిక వర్గ సమస్యలపై చర్చించి, సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న చిరుద్యోగులపై అధికార పార్టీ నాయకులు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని,అలాంటి చర్యలు మానుకొని, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ,ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరావు ఆటో వర్కర్స్ నాయకులు మౌలా. రమణ భవణ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జమాల్ హమాలి యూనియన్ నాయకులు రాఘవేంద్ర. లక్ష్మన్న. రామాంజనేయులు. లింగన్న. నరసింహులు. నరసింహ సాయి తదితరులు పాల్గొన్నారు.

వేముల ఎస్.ఐగా పి.ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - వేముల : వేముల మండలం నూతన ఎస్.ఐ గా పి.ప్రవీణ్ కుమార్ శనివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. అయితే ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ గతంలో వేంపల్లి అర్బన్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలన్నారు. వేముల మండల ఎస్సైగా పనిచేసిన ఎస్.ఐ ధనుంజయుడు ప్రొద్దుటూరు అర్బన్ ఎస్సైగా బదిలీ కావడం జరిగింది. అనంతరం వేముల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.ప్రవీణ్ కుమార్ కు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు హర్షణీయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మంత్రులతో టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజు ఏర్పాటు చేయడం అభినందనీయమని కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్ల, టిడిపి ఆహ్వాన కమిటీ సభ్యుడు హసన్ భాష పేర్కొన్నారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో వారు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి గ్రీవెన్స్‌లో సెల్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్ వద్దకు ప్రజలను పంపించారు. కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు చంద్రబాబు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారానికి ఒకరోజు ఆయన కూడా ప్రజల , కార్యకర్తల నుంచి పార్టీ కార్యాలయంలో అర్జీలు స్వీకరించడంతో కార్యకర్తల సమస్యలు తీరుతున్నాయని ఆయన వివరించారు. పార్టీకి కర్తలే వెనుముక్కలని వారి సమస్యల పరిష్కారానికి తామంతా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్ల బోగస్ సర్టిఫికేట్లు ఏరివేయాలి

- పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ విశ్వనాథ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 2002 డిఎస్సి కాంట్రాక్టు పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా బోగస్ సంస్థల నకిలీ దృవపత్రలతోను, అలాగే స్వయంగా అచ్చు వేయించుకొన్న బోగస్ సర్టిఫికేట్లుతో కాంట్రాక్టు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (మేల్) ఉద్యోగులను పొంది రెగ్యులర్ కూడా చేయించుకున్న వారిని రాష్ట్ర సాధారణ పరిపాలన (విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్) శాఖ సమర్పించిన అఫ్రిషియల్ రిపోర్ట్ మేరకు హెల్త్ అసిస్టెంట్ల బోగస్ సర్టిఫికేట్లు ఏరివేయాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ 2002 ఆగస్టు 11 వ తేదీన పారా మెడికల్ ఉద్యోగుల నియామకం కోసం వ్రాత పరీక్ష నిర్వహించిందని ఆయన తెలిపారు. నేటికీ 22 సంవత్సరల కాలం గడిచిపోయినా బోగస్ సర్టిఫికేట్లు ఏరివేయలేక పోవడం ప్రభుత్వాలకు అవమానకరమైన విషయంగా మిగిలిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ శిక్షణ సంస్థలైన ప్రభుత్వ వైద్య కళాశాలయందు శానిటరీ ఇన్స్పెక్టర్ ట్రైనింగ్ కోర్సును, ప్రాంతీయ ఆరోగ్య,కుటుంబ సంక్షేమ ట్రైనింగ్ సెంటర్ నందు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్)ట్రైనింగ్ కోర్సులో శిక్షణ పొందిన కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్లును జీవో ఆర్టీ నెంబర్ 273 ప్రకారం, సుప్రీం కోర్టు తీర్పు మేరకు కూడా రెగ్యులర్ చేయకపోవడం దారుణమన్నారు.

అన్నమయ్య జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా పరిధిలో పనిచేస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ల బదిలీలు చేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జె. నరసింహారెడ్డి డిఎస్‌బి అన్నమయ్య నుంచి రాయచోటి అర్బన్ 1, అబ్దుల్ జహీర్ నందలూరు నుండి రాయచోటి అర్బన్ 2, కె.బి శివకుమార్ విఆర్ చిత్తూర్ నుండి చిన్నమండెం, భక్తవత్సలం రాయచోటి అర్బన్ నుండి సంబేపల్లె, ఎం. శ్రీనివాసులు పెద్దవాడుగురు అనంతపురం నుండి టి. సుండుపల్లె, వి. సుధాకర్ చిట్వేల్ నుండి వీరబల్లి, జి. రవీంద్రబాబు పిటిఎం నుండి లక్కిరెడ్డిపల్లె, పి. రామక్రిష్ణ సంబేపల్లె నుండి గాలివీడు, పి. వెంకటసుధాకర్‌రెడ్డి సిసిఎస్ చిత్తూర్ నుండి రామాపురం, బి.రామాంజులు యాదమర్రి చిత్తూరు నుండి కలకడ, మధురామ చంద్రుడు పుట్టపర్తి సత్యసాయి నుంచి గుర్రంకొండ, నరేంద్రకుమార్ ధర్మవరం నుండి కెవిపల్లె, సి. చంద్రశేఖర్ పుట్టపర్తి నుండి వాయిల్పాడు 1, పి. శ్రీహరి ఆర్‌పిఎస్ఐ పిసిఆర్ అన్నమయ్య నుండి వాయిల్పాడు 2, బి. బాలక్రిష్ణ నాయుడు మదనపల్లె వన్ టౌన్ నుండి పీలేరు అర్బన్, పి. మల్లిఖార్జునరెడ్డి ముదివీడు నుండి పీలేరు అర్బన్‌లకు బదిలీలు జరిగాయి.

గురుకుల పాఠశాలకు చేరేందుకు అవకాశాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కోసం అంబేద్కర్ గురుకుల కళాశాలలో పాఠశాలల చేరేందుకు ప్రవేశ ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ కోసం ఐదో తరగతి తొమ్మిదో తరగతి ఇంటర్మీడియట్‌లో చేరేందుకు ఎస్సీ విద్యార్థులు అవకాశాలు ఉన్నాయని బ్రహ్మంగారిమఠం అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలలో అవకాశాలు ఉన్నాయని ప్రిన్సిపాల్ పద్మనాభ మూర్తి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎవరైనా విద్యార్థులు పాఠశాలలో చేరాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు వెంటనే గురుకుల పాఠశాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ బైపిసి ఎంపీసీగ్రూప్, అవకాశం ఉన్నాయన్నారు.

వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-రాయచోటి : చిన్నమండెం మండలం వండాడి గ్రామం గాండ్ల పల్లెలో మొదటి శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో ప్రేమ అనురాగాలతో ఆప్యాయతతో ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆయన ఆశీర్వదించారు. ఆలయ కమిటీ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డికి దుశ్యాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇంత వైభవంగా కళ్యాణోత్సవాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల నీతి నిజాయితీ ఐకమత్యం స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. దైవభక్తి వల్ల ప్రజల్లో వీర్ష ద్వేషాలు ఉండవని లక్ష్మి ప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు.

30 పడకల ఆసుపత్రి చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌కు వినతి

విశాలాంధ్ర -సుండుపల్లి : మండలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా చేయాలని శనివారం ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ ను కలసి వినతిపత్రం బిజెపి నాయకులు అందజేయడం జరిగిందన్నారు,వారు దీనిపై సానుకూలంగా స్పందించడం జరిగిందని పూర్తి సమాచారంతో మరొక సారి సెక్రటరియట్‌కు కూడా రమ్మనడం జరిగింది.ఈ కార్యక్రమం రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి, మండల అధ్యక్షుడు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు మరియు గోపాల రాజులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయాల్లో శ్రావణ శనివారపు పూజలు



విశాలాంధ్ర- రాయచోటి టౌన్:మండల వ్యాప్తంగా ఆంజనేయ స్వామి ఆలయాలలో శనివారం శ్రావణపు శనివారం పూజలు చేపట్టారు. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు .పాల బండ వీరాంజనేయ స్వామి ఆలయం, గుట్టపల్లి వీరాంజనేయ స్వామి ఆలయం లో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజన సంకీర్తన చేపట్టారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణ శనివారం సందర్భంగా ఆలయాలు ప్రత్యేక అలంకరణ చేపట్టారు .భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

డీఎస్పీని కలిసిన మేకల జగన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు డీఎస్పీగా తాజాగా బాధ్యతలు స్వీకరించిన హుసేన్‌పీరాను శనివారం ఎర్రగుంట్ల మండల బీజేపీ బాధ్యులు మేకల జగన్‌మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి డీఎస్పీకి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రహదారికి అంతరాయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప లోని తిలక్ నగర్ పరిది లో నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ రహదారికి అడ్డంగా మారిందని తిలక్ నగర్ వాసులు వాపోయారు శనివారం ప్రెస్ క్లబ్లో స్థానికులు, జయమ్మ, నాగలక్ష్మమ్మ, శ్రీదేవి, రాజేశ్వరి లు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. మేము నిత్యం నడిచే రహదారికి అడ్డంగా భవనం ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. అధికారులు స్పందించి రహదారిని వదిలేలా చూడాలన్నారు.

సూపర్ 6 పథకాల అమలు ఎప్పుడు ?

తల్లికి వందనం పథకానికి మళ్ళీ వెన్నుపోటు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : సూపర్ 6 పథకాలను ఎప్పటినుండి అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, విజయ జ్యోతి, అన్వర్ ప్రశ్నించారు. శనివారం పోరుమామిళ్లలోని స్థానిక అన్వర్ హాస్పిటల్ నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేటందుకు సూపర్ 6 పథకాలు ప్రధాన కారణం అన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 2నెలలు కావచ్చింది. ఈ 6 పథకాలలో ఒక్క సామాజిక పథకం మాత్రమే అమలు అయింది. మిగతా 5 పథకాలు అమలు కాలేదు. అవి నిరుద్యోగ యువతకు నెలకు రు 3వేల నిరుద్యోగ భృతి, తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15,000లు. ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా 20,000 ఆర్థిక సాయం. ప్రతి మహిళకు నెలకురూ1500(19సంవత్సరాల నుంచి 59 సంవత్సరం వరకు) ప్రతి ఇంటికీ ఏడాదికిఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. బిసి,ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్. ఈ 5 పథకాలు అమలు కాలేదన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించి ప్రభుత్వం పదేపదే మాట తప్పుతోంది.స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి అని మ్యానిఫెస్టోలో పేర్కొంది.9-7-2024 న విడుదల చేసిన జీవో29 లో విద్యార్థి బదులు తల్లి అని పేర్కొంది..దీనిపై విమర్శలు రాగానే పొరపాటు జరిగింది.ప్రతి విద్యార్థికి ఇస్తామని ప్రభుత్వం చెప్పింది.ఇప్పుడేమో వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తామని చెబుతోంది.ఇది మోసం. మాట తప్పడం అని తులసి రెడ్డి, సైథా ధ్వజమెత్తారు. తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చెయ్యాలని,మిగతా పథకాలను ఎప్పటినుండి అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలని తులసి రెడ్డి, విజయ జ్యోతి, అన్వర్ డిమాండ్ చేశారు. అదేవిధంగా పోరుమామిళ్ల పట్టణంలో ప్రధాన రోడ్డు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని విజయ జ్యోతి అధికారులను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు, భాష, సలీం, షేక్షా, ముజాహిద్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని సొంతంవారిపల్లె పంచాయతీలోని గడ్డమీదపల్లెలో నూతన సీతారాముల దేవాలయంలో లెక్చరర్,డాక్టర్ రామాంజులు నాయుడు కృష్ణయ్య,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా శనివారం మధ్యాహ్నం ఎంతో ఇంత వైభవంగా వేదమంత్రాలు నడుమ వేద పండితులచే అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాని కార్యక్రమాన్ని చేపట్టారు.

బదిలీపై వెళుతున్న ఎస్ఐకు సన్మానం

విశాలాంధ్ర - వేముల : వేముల ఎస్ఐగా రెండున్నర సంవత్సరం పనిచేసి బదిలీపై వెళ్తున్న ధనుంజయుడును శనివారం వేముల పోలీస్ స్టేషన్ లో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పార్థసారథి రెడ్డి వేములమ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య వేముల మండల క్లస్టర్ ఇంచార్జీ భాస్కర్ రెడ్డి మండల తెలుగు ఉపాధ్యక్షుడు అసం విస్వేశ్వర రెడ్డి ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ వేముల మండలంలో ఎస్సైగా కాకుండా ఒక మండల వాసిగా పనిచేసి మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేయడం జరిగినదని ఆయన ఈరోజు బదిలీపై ప్రొద్దుటూరు వెళ్లడం బాధాకరమైనప్పటికీ ఉద్యోగుల బదిలీలు తప్పనిసరి కాబట్టి ఆయన ఎక్కడ ఉన్నా ప్రజల మన్నలను పొందుతూ ఆయన ఎప్పుడూ ఆయురారోగ్యాలతో ఆ దేవుని ఆశీస్సులు ఎప్పటికీ మనసారా ఆయనపై ఉండాలని కోరుకుంటూ ఘన వీడ్కోలు పలకడం జరిగినది.తెలిపారు.

అంబేద్కర్ శిలాఫలకం ధ్వంసం చేయడం పిరికిపంద చర్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దేశాల మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని వైస్సార్సీపీ మండల జేసీస్ ఇంచార్జి జోగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన రాసిన రాజ్యాంగంతో అనేక మంది రాజకీయ పదవులు పొంది ఉన్నారని ఇందిరా ప్రియదర్శిని మాజీ ప్రధాని గారు ఒకానొక సందర్భంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమే నన్ను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిందని ఆ సందర్భంలో తెలియజేశారని 16 డిగ్రీలు సింగిల్ పేపర్ కి పీహెచ్డీ అవార్డు పొందిన మహనీయులు బాబా సాహెబ్‌ను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకూడదని ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి రాజ్యాంగం రచించిన వారిని ప్రతి పౌరుడు ఆయన సిద్ధాంతాలను అడుగుజాడలను ఆదర్శంగా తీసుకోవాలని జోగయ్య తెలియజేశాడు. సాంఘిక సంస్కరణల కార్యరంగంలో, రాజకీయాలలో, ప్రభుత్వ అధికార వ్యవస్థలలో, ఎన్నో కొత్త చుట్టాలను, ప్రజాస్వామిక విలువలను, నూతన భావాలను, ప్రవేశపెట్టిన మహోన్నత ప్రజాస్వామిక వాది డాక్టర్ బాబాసాహెబ్ గారు చరిత్రపై చెరగని సంతకం అని జోగయ్య కొనియాడాడు. విధ్వంసక సంఘటనలకు పాల్పడకుండా మేధావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

విద్యాభివృద్ధికి తోడ్పడాలి :సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర- రాయచోటి టౌన్:పేద ప్రజల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తోడ్పడాలని రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు తెలియజేశారు. శనివారం గాలివీడు రోడ్డు మార్గంలో వున్న టీడీపీ కార్యాలయంలో ఆయనను మాసాపేటలోని సుగవాసి రాజారామ్ హైస్కూల్ కమిటీ ఛైర్మన్ సుగవాసి ఆనంద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపుకు తోడ్పడిన ప్రసాద్ ప్రసాద్ బాబును నూతన కమిటీ చైర్మన్ ఆనంద్ కుమార్ పూలమాలల, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి అన్ని విధాలుగా సహకారం అందిస్తుంది, ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. పాఠశాల కమిటీ చైర్మన్‌ల వలన ఆయా పాఠశాలలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. చైర్మన్ బాధ్యతలను తుచ తప్పకుండా నిర్వర్తించాలని నూతన చైర్మన్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుగవాసి బలరాం, సుగవాసి వంశీ సుగవాసి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాధురి స్కూల్ ఆకస్మిక తనిఖీచేసిన ఆర్జేడీ

విశాలాంధ్ర - సుండుపల్లి : ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వత్తులు కల్పించాలని ఆర్జెడి శ్యాముల్ తెలిపారు. శనివారం ఆకస్మికంగా సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని మాధురి స్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఫీజు వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయరాదని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడారు. విద్యతోపాటు పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర టిడిపి అధ్యక్షుడుని కలిసిన కొండా సుబ్బయ్య, ఎల్.శివ శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి జాతీయ పార్టీ మంగళగిరి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ని తన ఛాంబర్ లో కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య లింగాల శివ శంకర్ రెడ్డి అడ్వకేట్ మర్యాద మర్యాద పూర్వకంగా కలిసి గతం నుంచి సుదీర్ఘకాలం నుంచి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలకు ఏదో ఒక విధంగా న్యాయం జరిగే విధంగా వారికి పార్టీపై నమ్మకం కలిగిస్తూ రాబోవు నామినేట్ పదవుల్లో వారికి న్యాయం జరిగే విధంగా వారి డేటాను పరిశీలించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి సిఫారసు చేసి కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు వచ్చే విధంగా చూడాలని వారిని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ గత జగన్ రాక్షస పరిపాలల్లో ఎవరు పార్టీ కోసం ధైర్యంగా నిలబడ్డారో ఎవరు కేసులు ఎదుర్కొంటున్నారో ఎవరు ఆస్తులు నష్టపోయారో వారందరి డేటా పార్టీ దగ్గర ఉంది దాన్నిపట్టే నామనేటెడ్ పదవులు ఉంటాయని వారు అన్నారు.

పురపాలక ఉపాధ్యాయులకు సంబంధించిన జీవో నెంబర్ 84ను రద్దు చెయ్యాలి

ఎస్టియు కడప నగర అధ్యక్షుడు సాదిక్ అలీ డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్టియు భవన్ విజయవాడలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాధరెడ్డి అధ్యక్షతన ఎస్‌టియు ఆధ్వర్యంలో రాష్ట్ర మునిసిపల్ సదస్సు, మునిసిపల్ ఉపాధ్యాయులకు సంభందించిన జిఓ నంబర్ 84పైన రాష్ట్రంలోని మునిసిపాలిటీ/ కార్పొరేషన్/గ్రేటర్ కార్పొరేషన్ ఉపాధ్యాయుల చర్చా వేదిక నిర్వహించడం జరిగిందన్నారు.ఈ చర్చ వేదికలో రాష్ట్రవ్యాప్తంగా 18 మునిసిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన ఎస్‌టియు శాఖలు జిఓను రద్దు చేయాలని తమ అభిప్రాయాలను తెలియజేశాయి. మెజారిటీ నగర/పురపాలక జీవో రద్దు కు అభిప్రాయాలను తెలియజేయడంతో ఎస్‌టియు రాష్ట్ర సంఘం జీవో రద్దుకు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. కడప నుండి ఎస్‌టియు నగర అధ్యక్షుడు సాదిక్ అలీ సదస్సులో పాల్గొని జీవో నెంబర్ 84 రద్దు చేయాలని లేదా పున సమీక్షించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాధరెడ్డికి తీర్మానాన్ని అందచేయడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్స రాలుగా మునిసిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరగలేదని త్వరగా జరిగేలా చూడాలని కోరడం జరిగిందన్నారు.

అంబేద్కర్ శిలాఫలకం ధ్వంసానికి వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విజయవాడలోని అంబేద్కర్ శిలాపలకం ధ్వంసానికి నిరసనగా శనివారం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కడప నగర మేయర్ , వైఎస్ఆర్సిపి వైయస్సార్ జిల్లా అధ్యక్షులు కె.సురేష్ బాబు,మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాషాలు మాట్లాడుతూ జగన్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కావస్తుందన్నారు. ఎక్కడ చూసినా జగన్మోహన్ రెడ్డిని అణగదొక్కాలని చూస్తే ఆయన అంతకు రెండింతలు పైకి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డివిజన్ ఇన్చార్జిలు అనుబంధ సంఘాల నాయకులు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, నాయకురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ డ్రైవ్ లో 40 మందికి ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: అన్నమయ్య జిల్లా కేంద్ర మైన రాయచోటి పట్టణంలోని వైవి నాగిరెడ్డి డిగ్రీ అండ్ పీజీ కళా శాలలో శనివారం శివ సాయి టెక్నాలజీస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన జాబ్ డ్రైవ్ లో 40 మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వశిష్ఠ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్,ఐసిఐసిఐ బ్యాంక్ వారు సంయుక్తంగా నిర్వహించిన జాబ్ డ్రైవ్‌లో విద్యార్థులతో పాటు నిరుద్యోగులు విరివిగా పాల్గొన్నారు.అందులో 40 మంది విద్యార్థులు,నిరుద్యోగులు ఉద్యోగ అర్హత సాధించినట్లు శివ సాయి టెక్నాలజీస్ ఎండి పాటుకూరి శివసాయికృష్ణ తెలియజేశారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు నిర్వహించి విద్యార్థులకు,నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఇలాంటి జాబ్ డ్రైవ్ కార్యక్రమాలను విద్యార్థులు, నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీ ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తెలుగు రాష్ట్రాలకు చెందిన మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా విజయవంతమైందని సంఘం ప్రతినిధి మిట్టా సునీత తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు అరుణ్‌కుమార్, జన్‌పాల్, చెరుకు రామచంద్రన్, నల్లపల్లి రవి, సుధాకర్, కుసుమకుమారి, మేరీ, రవిప్రకాశ్, గోపాల్, సుబ్బన్న, వసంతకుమారితో పాటు రెండు రాష్ట్రాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని ఆమె వివరించారు.

ఘనంగా సీపీఐ తిరుపతి రెడ్డి కాలనీ శాఖ 10వ వార్షికోత్సవ సభ

దశాబ్ద కాలం గడిచిన ఇంటి పట్టాలు ఇవ్వరా - సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలో కామ్రేడ్ తిరుపతి రెడ్డి కాలనీ 10వ వార్షికోత్సవ సభ పిడుగు మస్తాన్ అధ్యక్షతన జరిగింది. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర జెండా ఆవిష్కరించి ప్రసంగిస్తూ తిరుపతి నుండి కాలనీ ఏర్పాటు చేసుకుని, ఎండకు, వానకు, గాలికి కరెంటు ఉన్న, లేకపోయినా తాగేదానికి నీళ్లు లేకపోయినా, ఎన్నో కష్టాలు పడి కాలనీ గుడిసెలనుండి రేకుల షెడ్లు ఎర్పాటు చేసుకున్నారు. జీవనం సాగిస్తున్నా పేదవారికి ఇంటి పట్టాలు ఇవ్వక పోగా, అధికారులు మారినప్పుడు పేదలపై ఎంక్వయిరీలు పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. అంతే తప్ప పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో రైతు ఉద్యమ నాయకుడిగా, నిరంతరం పార్టీ కోసం పనిచేసిన వ్యక్తిగా, బద్వేల్ నియోజకవర్గంలో పార్టీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి తిరుపతి రెడ్డి అని గుర్తు చేశారు. అనంతరం నూతన తిరుపతి రెడ్డి కాలనీ నేమ్ బోర్డ్ ఎర్పాటు చేసుకొని, పార్టీ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి పేదవాడికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, రామయ్య, చంద్రశేఖర్ తాలూకా ఇంఛార్జి వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, జాకోబ్, బాలు, ఇమ్మానియేల్, ఫిరోజ్, పడిగేవెంకటరమణ, విజయమ్మ, సునీల్,, శాఖ కార్యదర్శి బెలం భాష, వేంకటేశ్వరులు మండల నాయకులు, పిరయ్య, సఫా, చాంద్ భాషా, ప్రసాద్, విశ్వాసమా, చంద్ర ,శ్రీనివాసులు పెద్ద ఎత్తున పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి..డిఎంఅండ్‌హెచ్‌ఓ కొండయ్య

విశాలాంధ్ర -రాజంపేట: ప్రతి రోజూ ఏదో ఒక గ్రామ పంచాయతీకి వెళ్లి ప్రజలకు 104 ద్వారా మెరుగైన సేవలను అందించాలని అన్నమయ్య జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండయ్య అన్నారు.శనివారం రాజంపేట మండలం పోలి గ్రామంలో 104 వాహనం ద్వారా అందిస్తున్న సేవలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎంతమందికి ఏ పరీక్షలు చేశారు ఏ మందులు ఇచ్చారని 104 వాహన సేవలందిస్తున్న డాక్టర్ అశ్విన్ చంద్రను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రెండవ శనివారం అని విధులకు డుమ్మా కొడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. అనంతరం హెూలీ గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ క్లినిక్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రెడ్డమ్మ, ఎం ఎల్ హెచ్ పి శ్వేత, ఆశ వర్కర్లు, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముక్కా వరలక్ష్మి నియోజకవర్గ పర్యటన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నేతముక్కా వరలక్ష్మి నియోజకవర్గ పర్యటన ఆకట్టుకుంటొందని కూటమి నాయకులు కట్టా గుండయ్యనాయుడు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చడానికి కృషి చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలోని 5 మండలాలు రైల్వేకోడూరు ఓబులవారిపల్లి చిట్వేల్ పుల్లంపేట పెనగలూరు మండలాలలో పర్యటించి ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుతామన్నారు. మరో పక్క నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి, తనయులు విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి స్థానిక సమస్యలను వివరించారన్నారు. సానుకూలంగా స్పందించారన్నారు. అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు.

తెలుగుదేశం నాయకులు తాసిల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల తాసిల్దార్ మిద్దె దైవాధీనంను తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం టిడిపి మండల అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి సెలవా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కళ్లే.రెడ్డప్ప, సుండుపల్లి మండల ప్రధాన కార్యదర్శి రుద్రరాజు ప్రసాద్ రాజు, సుండుపల్లి మండల క్లస్టర్ ఇంచార్జ్ తాతనేని.శివకుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాలేపాటి. శివరాం నాయుడు, సుండుపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ అధ్యక్షులు దప్పేపల్లి. చంద్రమౌళి సుండుపల్లి మండల బీసీ నాయకులు బెల్లాల రమణయ్య, సుండుపల్లి మండల ఐటీడీపీ ఎల్వి.రమణ, సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు మాలేపాటి సురేష్ నాయుడు, చంద్రమోహన్ బూత్ ఇన్చార్జ్ తనుకు. ఫణీంద్ర బూత్ ఇంచార్జ్ వెంకటరమణ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ తల్లికి ఘనంగా పూజలు, అభిషేకం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని సొంతంవారి పల్లిలో నూతనంగా నిర్మించిన మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం అభిషే కములు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం గణపతి పూజ కలిస పూజా గంగపూజ గోపూజ కార్య క్రమాలు నిర్వహించి నేడు ప్రధాన కలశ స్థాపన ప్రతిష్ట హెూమం వేద పండితులతో నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష,సంగమేశ్వరరెడ్డి

విశాలాంధ్ర- పోరు మామిళ్ల రూరల్ : దేశాభివృద్ధిలో కీలకమైన ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్రోపా ధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎం.డి. ఇలియాస్ భాష, ఎన్.సంగమేశ్వరరెడ్డిలు కోరారు. శనివారం పోరు మామిళ్లలోని ఎస్టీయు భవన్‌లో రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రీజనల్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఇలియాస్ భాష, సంగమేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ అత్యంత ప్రాధాన్యత కలిగిన విద్యారంగంలో సంస్కరణలు చేపట్టేటపుడు ఉపాధ్యాయ సంఘాలతో, మేధావులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఏ విధమైన చర్చలు లేకుండా చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ వికటించి, ఈరోజు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మనుగడకు ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. వెంటనే జి.వో. నెంబరు 117ను రద్దుచేసి, ప్రభుత్వప్రాథమిక పాఠశాలలను బ్రతికించాలన్నారు. రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ నూతన ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని,అందుకు అనుగుణంగా ప్రభుత్వం కూడా అడుగులు వేయాలన్నారు.సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులో జరుగుతున్న తీవ్రజాప్యం అన్యాయమన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఎపిజిఎల్‌ఐని అమలు చేయాలన్నారు.రాష్ట్ర కమిటీ కన్వీ నర్లుగా, కోకన్వీనర్లుగా జిల్లా కమిటీ కన్వీనర్లుగా, కో కన్వీనర్లుగా నియమితులైనయు.సుబ్రమణ్యం, ఎం.రామక్రిష్ణారెడ్డి, పి.జె.పి.కవిత, పి.సౌజన్య, ఆర్.గురయ్య, కె.వి.సత్యనారాయణ, ఎస్.అబ్దుల్ హుసేన్, ఎన్.శివారెడ్డి, ఎం.రాజగోపాల్, జి.రమణారెడ్డి, ఇ.ఆనంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రహాసరెడ్డి, బాలరాజు, వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, రాధాక్రిష్ణ మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, పుల్లారెడ్డి, సత్యనారా యణ, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, మండల బాధ్యులు వెంకట రెడ్డి, రవీంద్రబాబు, పుల్లయ్య, ప్రసాద్, బాలఓబయ్య, శ్రీనివాసులు, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపికైన మిట్స్ విద్యార్థిని

విశాలాంధ్ర-మదనపల్లె:- అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) మూడవ సంవత్సరము చదువుతున్న లోహితారెడ్డి, విజయవాడ లో జరుగు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ ఎంపిక ప్రక్రియ కఠినమైనదిని, క్యాడెట్లు వారి శారీరక దృఢత్వం, డ్రిల్ నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు మరియు ఎన్ సిసికార్యకలాపాలలో మొత్తం పనితీరుతో సహా వివిధ అంశాలపై మూల్యాంకనం చేసి ఎంపిక చేసినట్లు ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ వేడుకలలో క్యాడెట్ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో వారి సంస్థ మరియు ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తారుఅని, వారి అంకితభావం, క్రమశిక్షణ మరియు దేశభక్తిని ప్రదర్శిస్తారు అని ఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్థినినిఈ విద్యార్థిని కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యెన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

యంబియు సైన్స్ పోటీలలో వీఎస్ఎన్ విజయభేరి

విశాలాంధ్ర- పీలేరు :-నేషనల్ స్పేస్ డే-2024 వేడుకలలో భాగంగా మోహన్ బాబు యూనివర్సిటీ (యంబి యు)లో జరిగిన సైన్స్ ఫెయిర్ అండ్ క్విజ్ పోటీలలో పీలేరుకు చెందిన వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. నేషనల్ స్పేస్ డే వేడుకలలో భాగంగా ఈనెల 8, 9 తేదీలలో రంగంపేటలోని మోహన్ బాబు యూనివర్సిటీలో ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అండ్ క్విజ్ పోటీలు నిర్వహించారు.ఆ పోటీలలో సుమారు 60 పాఠశాలల విద్యార్థులు పోటీపడగా వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు.అనేక రౌండ్ల పోటీలలో అనేక ఉత్కంఠ క్షణాల నడుమ ఎటువంటి ఒత్తిడికిలోను కాకుండా పాల్గొన్న మొదటి ప్రయత్నంలోనే ప్రథమ స్థానం సాధించిన వీఎస్ఎన్ విద్యార్థులను మోహన్ బాబు యూనివర్సిటీ, ఇస్రో(ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్), ఎన్ఏఆర్ఎల్ (నేషనల్ అటామోస్ఫెరిక్ రీసెర్చ్ లేబరేటరీ) ప్రతినిధులు అభినందించారు.ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి ప్రత్యేకంగా అభినందించారు.

దారి కాసి దంపతులపై కోళ్ల దొంగల దాడి

విశాలాంధ్ర-మదనపల్లె: కోళ్లను దొంగిలించడమే కాకుండా.. గుట్టుగా వాటిని చంపి తినేసిన వ్యక్తులపై గ్రామానికి చెందిన కోళ్ల దొంగలు దారి కాసి దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మదనపల్లి మండలంలో శనివారం తీవ్ర కలకలం రేపిన ఘటనపై బాధితులు తాలూకా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలంలోని పొన్నేటి పాళ్యం గ్రామం, సవరంవారిపల్లెకు చెందిన దంపతులు శ్యామసుందర్, గాయత్రి పెంచుకొన్న సుమారు 20 కోళ్లను పోరుగింటికి చెందిన జెన్నే చంద్రశేఖర్ అతని అనుచరులు, దివాకర్, నిశాంత్ మరి కొందరు ఇటీవల దొంగలించి, చంపి గుట్టుగా తినేశారు. ఈ విషయం తెలుసుకున్న బాధిత దంపతులు గ్రామంలో పంచాయితీ పెట్టాలని పెద్ద మనుషుల దృష్టికి కోళ్ల దొంగతనం తీసుకెళ్లారు. తమపైనే కోళ్ల దొంగతనం నిందలు మోపుతారా అంటూ గ్రామానికి సమీపంలో దారి కాసి కర్రలతో దాడి చేసి కొట్టారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను కుటుంబీకులు చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. తాలూకా పోలీసులు, ఘటనపై కేసు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపకుంటే పోరాటం ఉధృతం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె:-స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని, అక్రమంగా తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు . శనివారం మదనపల్లి స్థానిక సంతగేటు లోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కూల్ స్వీపర్లు తదితర కార్మికులపై గ్రామాలలో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, రాజకీయ కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కక్ష సాధింపు చర్యలు వుండవని, దౌర్జన్యాలు ఉండవని అసెంబ్లీ సాక్షిగా కూడా తెలిపారని, కార్మికులను తొలగించవద్దని అధికారులకు ఆదేశాలు పంపాలని డిమాండ్ చేశారు. మా పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పటిదాక మీరు ఉద్యోగాలు చేశారు. ఇప్పుడు మా వాళ్ళు ఉద్యోగాలు చేస్తారని కొన్ని చోట్ల నాయకులు వాదనలు చేస్తున్నారని వీరికి సర్వీసు కండిషన్లు, పని గంటలు, పని విధి విధానాలున్నాయని తెలిపారు. ప్రజలకు వివిధ సేవలు అందించాల్సినది ప్రభుత్వ యంత్రాంగం. ఏ పార్టీ అధికారంలో వున్నా ఈ యంత్రాంగం ద్వారానే ప్రజాపాలన అందుతుందని, చిరుద్యోగులను బెదిరించడం, బలవంతంగా రాజీనామాలు చేయించడం లాంటి సంఘటనలతో కొందరు ఆత్మహత్యే దిక్కంటూ బోరున విలపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అరకొర వేతనాలతో బతుకీడుస్తున్న చిరుద్యోగులకు ఈ మాత్రం ఉపాధి కూడా పోతే జీవించడమే కష్టమవుతుందని అన్నారు. చిరుద్యోగులైన స్కీమ్ వర్కర్స్ పై రాజకీయ వేధింపులు అరికట్టాలని, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదన పల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, రెడ్డప్ప, మురళి చలపతి,కదిరెప్ప,రామచంద్ర, మల్లీ, తదితరులు పాల్గొన్నారు.

జి. వి.ఎస్.- గ్రేట్ విజన్ సొసైటీ ఆధ్వర్యంలో

విరిసిన విద్యా దీపాలు

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు మండలం యందు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేట్ విజన్ సొసైటీ ఆధ్వర్యంలో రామ్ నాయక్ తండాలోని అట్టడుగు వర్గానికి చెందిన కుటుంబాలలోని చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలలకు వెళుతూ సాయంత్రం పిల్లలు ఇంటికి వచ్చి విద్యను అభ్యసించకుండా చెడు దారి పెడుతున్నారని రమా నాయక్ తాండ తల్లిదండ్రులు గ్రేట్ విజన్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ జి బి ఎస్ బాబు కి తెలియాచెసారు ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గత 25 సంవత్సరాలుగా పిల్లలు వారి యొక్క హక్కులు విద్య ఆరోగ్యం వైద్యం కోసం శ్రమిస్తున్న డాక్టర్ జి.వి.ఎస్.బాబు రమా నాయక్ తండాలోని తల్లిదండ్రుల కోరిక మేరకు మరియు రొంపిచర్ల మండలం ఎంఈఓ శ్రీనివాస్ మరియు స్థానిక ఉపాధ్యాయులు రమణారాడ్డి సహకారం తో గ్రేట్ విజన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో "విద్యా దీపం" రొంపిచర్ల మండల ఎంఈఓ చేతుల మీదుగ రమానాయక్ తాండాలో మొదటి సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీలేరు జగదీశ్వరి గ్యాస్ ఏజెన్సీ వ్యవస్థాపక నిర్వాహకులు ధనుంజయ పాల్గొన్నారు. గ్రేట్ విజన్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ జీవీఎస్ బాబు మాట్లాడుత గ్రేట్ విజన్ సొసైటీ ద్వారా మొదటి సెంటర్ ను ప్రారంభించాం... పీలేరు చుట్టుపక్కల ప్రాంతాలను అన్వేషించి మరిన్ని విద్యకు వెనుకబడిన గ్రామాలను అన్వేషించి మరిన్ని సెంటర్లను ప్రారంభించి నాణ్యమైన విద్య ద్వారా భావిభారత పౌరులను విద్యా దీపం కార్యక్రమం ద్వారా తయారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామా నాయక్ తండా పిల్లలు పిల్లల తల్లిదండ్రులు మరియు అశోక్ నాయక్ స్టడీ సెంటర్ ఉపాధ్యాయురాలు రానెమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గండిక్షేత్రానికి కాలినడకన భక్తులు

విశాలాంధ్ర-వేంపల్లి: చాలా మంది భక్తులు గండిక్షేత్రానికి కాలనడకన వెళ్లారు. శ్రావణమాసం పురస్కరించుకుని వీరాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కాలినడకన గండిక్షేత్రానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణమాసాల్లో భక్తులు కాలినడకన స్వామివారిని దర్శించుకుంటే పుణ్యం లభిస్తుందని భక్తులు భావిస్తారు. ఇలాగే రెండు, మూడు, నాలుగు శనివారాలు ఎంతో మంది భక్తులు కాలినడకన గండిక్షేత్రానికి వెళ్లే అవకాశం ఉంది. కాగా కాలినడక భక్తులు వివిధ స్వచ్ఛంద సంస్థలు సహకరించాయి. శ్రావణమాసం తొలివారం అలాగే రెండోశనివారం సెలవుదినం కావడంతో భక్తులు విశేష సంఖ్యలో తరలిరావడంతో గండిక్షేత్రం కిటకిటలాడింది.

గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యంపై

ప్రత్యేక దృష్టి సారించండి

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర- మదనపల్లె:- మదనపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామపంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు మరియు ఏ యన్ యంలు రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో అన్నారు.మూడు రోజుల పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు మరియు ఏ యన్ యం ల శిక్షణ, అవగాహనా ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు చిత్తూరు, కడపజిల్లా లలో ఇప్పటికే ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నట్లుతెలిపారు. ఐతే అన్నమయ్య జిల్లాలో ఈ పరిస్థితి లేదని ఇది మదనపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు తప్పిందని దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఇందుకు ఆశా కార్యకర్తలు,ఏ యన్ యం లతో పాటు గ్రామపంచాయితీ కార్యదర్శులు,సర్పంచ్ లు తమ తమ గ్రామపంచాయితీ లనందు పర్యటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోమవారం జరిగే ప్రజా పిర్యాదు ల కార్యక్రమంలో అందరూ పాల్గొని వచ్చే పిర్యాదు లపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించా లన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ భానుప్రసాద్, ఎంపిపి రెడ్డెమ్మ, వైస్ ఎంపిపి రమణ, సర్పంచ్ లు ప్రభాకర్, ఆనంద పార్థసారథి, శరత్ రెడ్డి, మరియు ఆరోగ్య కార్యకర్తలు,టీడీపీ నాయకులు నాదేళ్ల విద్యాసాగర్, పణికర్ రెడ్డి, జె ఎల్ రమణ, శశి పాల్గొన్నారు.

యుటిఎఫ్ 51వ పతాక ఆవిష్కరణ

విశాలాంధ్ర- పీలేరు :-యుటిఎఫ్ 51వ పతాక ఆవిష్కరణ పీలేరు డివిజన్ నందు నిర్వహించడం జరిగింది. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకుని 51వ వసంతంలో అడిగిరిందని యుటిఎఫ్ నాయకులు పతాకాన్ని ఆవిష్కరించి తెలియజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు చేసే సంఘం యుటిఎఫ్ అని అలాగే పాఠశాలల మరియు పిల్లల అభివృద్ధికి నిరంతరం కృషి చేసే ఏకైక యుటిఎఫ్ అని రాష్ట్ర నాయకులు తెలియజేశారు. పోరాట ఫలితంగా నేడు ప్రశాంతమైన జీవనానికి విలువలతో కూడిన జీవనానికి ఎంతోమంది త్యాగాల ఫలితంగా మనం నేడు జీవిస్తున్నామని హక్కులను బాధ్యతలను రెండు కళ్ళుగా చూసెటటువంటి సమస్త మందని దీని ఉన్నతకి మనమందరం పాటుపడాలని సమావేశంలో పాల్గొన్న సీనియర్ నాయకులు రాధాకృష్ణ అన్నారు.ప్రభుత్వాలు ఇవ్వవలసిన గౌరవంనీస్తూ వారి యొక్క సంక్షేమాన్ని కూడా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని ఉపాధ్యాయులు పాఠశాలలను పరిరక్షించుకోవాలని యూట్యూబ్ నాయకులు శివారెడ్డి ఉపాధ్యాయులను కోరారు. సమావేశంలో మహేంద్ర సుధాకర్ చాగారెడ్డి సుబ్రహ్మణ్య కృష్ణమూర్తి సుధాకర్ చంగల్ రాయులు రమణయ్య అంజిరెడ్డి శ్రీనివాసులు రమేష్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి రెడ్డప్ప రహంతుల్లా మోహన్ రెడ్డి విజయ్ కుమార్ దేవేందర్ రెడ్డి సురేష్ రెడ్డి భాస్కర శ్రీనివాసులు నారాయణ నాయుడు రమణయ్య విజయ్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు.

అంబరాన్నంటేలా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

-మూడు రోజులపాటు వైభవంగా వేడుకలు - సమిష్టిగా జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు

విశాలాంధ్ర -మదనపల్లి : సమాజానికి మదనపల్లె నియోజకవర్గం నుంచి మంచి సందేశం ఇచ్చేవిధంగా మదనపల్లెలో ఘనంగా ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు. శనివారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు విద్యాసంస్థల అధినేత రాటకొండ గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధ్యక్షతన 77వ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు సంబరాల గురించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులతోనూ, ప్రజాసంఘాలతోనూ, ప్రభుత్వ అధికారులతోనూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 12వ తేది నుండి 14 వ తేది వరకు జరిగే ఈ వేడుకల్లో ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఏ విషయంలోను రాజీపడకుండా, ఎక్కడా సమస్య రాకుండా అందరూ సమన్వయం చేసుకొంటూ జయప్రదం చేయాలని కోరారు. అంతేకాకుండా మూడు రోజులపాటు జరిగే వేడుకల్లో ప్రతి పౌరుడు భాగస్వామం కావాలన్నారు. ఇందుకోసం వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేశారు. అలాగే ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్, ఎస్పీతో మదనపల్లె పొరుగు నియోజకవర్గాల శాసనసభ్యులను ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అతిథిగా టీటిడి ఆస్థాన గాయని శోభరాజ్ ని ఆహ్వానించడం జరిగిందని పేర్కొన్నారు. కాగా స్వాతంత్ర దినోత్సవ ముందస్తు సంబరాల్లో 12వ తేదీన కళాశాలల విద్యార్థులచే భారీ ప్రదర్శన,13వ తేదిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే భారత స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలతో నినాదాలతో జాతీయ పతాకాన్ని చేతబట్టి, ప్రత్యేక డ్రెస్ కోడుతో భారీ ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. అలాగే 14వ తేదిన ఉదయం పొదుపు సంఘాల మహిళలతో కళాకారులు, వాయిద్య బృందాలతో, ఎన్జీవో సంఘాల ప్రతినిధులతో ప్రదర్శన కొనసాగుతుందని చెప్పారు. ఇందుకోసం 5వేల మంది కూర్చుని వీక్షించడానికి వీలుగా కుర్చీలు త్రాగునీరు లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. 14వ తేదీ రాత్రి 12.43 నిమిషాలకు స్వరాజ్యం ప్రకటించగా 12.45 గంటలకు జాతీయగీతంతో వేడుకలు ముగుస్తాయని పేర్కొన్నారు. రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ సాంస్కృతిక విద్యా వైద్య రంగాలలో మదనపల్లికి ఎంతో పేరుప్రఖ్యాతులు ఉన్నాయని ముందస్తు స్వాతంత్ర దినోత్సవ సంబరాల సందేశాన్ని దేశానికి పంపడం కోసం మూడు రోజులుపాటు అన్ని సంస్థలు సంఘాలు కలిసి వేడుకలు నిర్వహించు కోవడం జరుగుతోందన్నారు. డియస్పీ కొండయ్య నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు సంబరాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా ట్రాఫిక్ ను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పంపడం జరుగుతుందని ప్రకటించారు. అనంతరం విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు దిగ్విజయంగా నిర్వహిస్తామని ప్రకటించారు.వతీ కార్యక్రమంలో అప్పుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథరెడ్డి మరియు కమిటీ సభ్యులు, గౌతమ్ స్కూల్ కరెస్పాండెంట్ లక్ష్మి నారాయణ, నాదెళ్ల విద్యా సాగర్, భవాని ప్రసాద్, ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపిడిఓ భాను ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ కె.ప్రమీల, తహసీల్దార్ ఖాజా బీ, సీఐ లు శేఖర్, చాంద్ బాషా, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వాస్థ్య ఆసుపత్రి ఉచిత సేవలను వినియోగించుకోండి

హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ

విశాలాంధ్ర-మదనపల్లె: సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడపబడుతున్న స్వాస్థ్య ఆసుపత్రి ఉచిత సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని స్వాస్థ్య హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరమణ అన్నారు. శనివారం బెంగళూరు వైదేహి హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దుర్గాప్రసాద్ ఆయన బృందంతో స్వాస్థ్య హాస్పిటల్ నందు ఉచిత గుండె పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాస్థ్య ఆసుపత్రిలో ఉచిత సేవలను అవసరమైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ గుండె పరీక్షా శిబిరాన్ని స్థానికులే కాకుండా చుట్టుపక్కల ప్రజలు సైతం సద్వినియోగ పరచుకున్నారన్నారు. ఈ స్వాస్థ్య ఆస్పత్రిలో ప్రతిరోజు జనరల్ మెడిసిన్, ఎముకలు, గర్భిణీ స్త్రీలు, దంత, ఫిజియోథెరపీ విభాగాలు 24 గంటలు పనిచేస్తున్నాయన్నారు. ఇక్కడ ఓపికార్డుకు సైతం డబ్బు చెల్లించినవసరం లేదని, హాస్పిటల్లో బెడ్ చార్జీలు పూర్తిగా ఉచితమని, ఫిజియోథెరపీ సేవలు కూడా ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు వైదేహి హాస్పిటల్ డాక్టర్ల బృందం మరియు స్వాస్థ్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిద్దాం

ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లి : పచ్చదనంతోనే ఆరోగ్యానికి భద్రత లభిస్తుందని కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.శనివారం మదనపల్లి పట్టణం వీవర్స్ కాలనీ నందు మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. కాలుష్యం పెరిగితే మానవ మనుగడకే ప్రమాదకరమన్నారు. కావున స్వచ్ఛమైన ఆక్సిజన్ కావాలన్నా, వాయు, శబ్ద కాలుష్యం తగ్గాలంటే అది కేవలం పచ్చదనంతోనే సాధ్యమని సూచించారు. పట్టణీకరణ పెరిగిపోతున్న తరుణంలో పచ్చదనం హరించుకోవడం, కాలుష్యం పెరిగడం వల్ల ప్రాణవాయువు కొరత ఏర్పడుతోందని అందుకు ఢిల్లీ పరిస్థితులే అద్దం పడుతున్నాయని సూచించారు. కావున మొక్కలు నాటడంతోపాటు చెట్లను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కె.ప్రమీల, జనసేన నాయకురాలు దారం అనిత, చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, మోడెం సిద్దప్ప, కమలామ్మగి కృష్ణ, నాగూర్ వలి, నవీన్ చౌదరి, రామిశెట్టి నీలకంఠ, బండి పవన్ కుమార్, జెసిబి వేణు, వేమయ్య, పూలకుంట్ల హరి, మంజు పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం చేయడం దుర్మార్గం

విశాలాంధ్ర-పులివెందుల: విజవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం శిలాఫలం& ధ్వంసం చేయడం దుర్మార్గమని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో శిలాఫలకాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వారు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గౌరవించకుండా ధ్వంసం చేయడం అనేది రెడ్‌బుక్‌లో ఒక భాగమేనన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రం రావణకాష్టంలా తగలబడుతోందన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఎన్డీయే ప్రభుత్వం తడిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్‌రెడ్డి, జెసిఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, ఎస్సీ సెల్ నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, కౌన్సిలర్లు పురుషోత్తం. ఖాదర్, పద్మనాభరెడ్డి, రాజేష్‌నాయుడు, ఎస్సీ నాయకుడు నాగరాజు, బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, బ్యాటరీ ప్రసాద్, జస్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-లింగాల: ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటించాలని డాక్టర్ కల్యాణ్‌దినకర్ అన్నారు. లింగాల బాలుర బీసీ ఎస్సీ వసతి గృహంలో శనివారం విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. శుభ్రత తదితర అంశాలతో పాటు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. వాటి నివారణకు పాటించాల్సిన విషయాలను డాక్టర్ కల్యాణ దినకర్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ విక్టర్, సిహెచ్ఓ శివరామ్, సూపర్‌వైజర్ ఆశియాబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సరికాదు

విశాలాంధ్ర-పులివెందుల: భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ దేశాల మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సరికాదని స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో అనేకమంది రాజకీయ పదవులు పొంది ఉన్నారని భారత మాజీ ప్రధాని ఇందిరా ప్రియదర్శిని ఒకానొక సందర్భంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే నన్ను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిందని తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. 16 డిగ్రీలు సింగిల్ పేపర్ కి పీహెచ్డీ అవార్డు పొందిన మహనీయులు బాబా సాహెబ్‌ను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకూడదన్నారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి రాజ్యాంగం రచించిన వారిని ప్రతి పౌరుడు ఆయన సిద్ధాంతాలను అడుగుజాడలను ఆదర్శంగా తీసుకోవాలని పైడిపల్లి తెలియజేశారు. అంతేకాక భారత రాజ్యాంగం సృష్టికర్త భారతదేశ సాంఘిక సంస్కరణల కార్యరంగంలో, రాజకీయాలలో, ప్రభుత్వ అధికార వ్యవస్థలో, ఎన్నో కొత్త చట్టాలను, ప్రజాస్వామిక విలువలను, నూతన భావాలను, ప్రవేశపెట్టిన మహోన్నత ప్రజాస్వామిక వాది డాక్టర్ బాబాసాహెబ్ చరిత్రపై చెరగని సంతకం కొనియాడారు. ఏదైనా సమస్య ఉంటే చట్టపరంగా వెళ్లవచ్చని, ఇందుకు ఎవ్వరూ ఆక్షేపణ చేయన్నారు. ఇకనైనా అటువంటి విధ్వంసక సంఘటనలకు పాల్పడకుండా మేధావులను స్వతంత్ర సమరయోధులను దర్శన్ గా తీసుకొని వారిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం దేవరగుట్ట సమీపంలో వెలసిన మహారాజు ఆలయంలో శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దశరథ మహా రాజు ట్రస్ట్ ఆధ్వర్యంలోఇక్కడ శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. శ్రావణమాసం తొలి శనివారం పురస్కరించుకుని పలువురు దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ముమ్ముందు జరగబోవు శ్రావణమాస ఉత్సవాల్లో ఇక్కడ భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని వారు కోరారు.

అంజన్న సేవలో ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రంలో ట్రిపుల్‌ఐటీ కళాశాల జాతీయ సేవాపథకం విద్యార్థులు సేవలందించారు. శ్రావణమాసం తొలి శనివారం రోజున వారు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా భక్తులు తొక్కిసలాట పడకుండా నియంత్రించడం, వాహనాల రాకపోకల సమాచారాన్ని భక్తులు తెలియజేయడం తదితర సేవా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానం కార్యక్రమం వద్ద భక్తులు ఇబ్బందులు పడకుండా వారికి సహకరించడం వంటి సేవలతో భక్తులకు అండగా నిలిచారు. కార్యక్రమంలో 50 మంది వాలంటీర్లతో పాటు అధికారులు విశ్వనాథరెడ్డి, అపర్ణ, తిరుపతిరెడ్డి, కో ఆర్డినేటరు మధుసూదనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి జాతీయ సేవా స్ఫూర్తిని నింపుకోవడం గర్వించతగ్గ విషయమన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సంచాలకులు కుమారస్వామిగుప్తా, అర్కేవ్యాలీ డీన్ డాక్టర్ రత్నకుమారి, పరిపాలనాధికారి రవికుమార్ అభినందించారు.

డెంగ్యూ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శనివారం డెంగ్యూవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం రావడంతో వర్షపునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే పాటించా లన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శైలజి, ఆరోగ్య కార్యకర్తలు భారతి, రమాదేవి, ఆశాకార్యకర్త రాజాబీ పాల్గొన్నారు.

యూనివర్సిటీ టాపర్స్‌గా జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర -జమ్మలమడుగు : యోగి వేమన విశ్వవిద్యాలయం విడుదల చేసిన రెండవ సెమిస్టర్, నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరచి యూనివర్సిటీ టాపర్స్ గా రావడం పట్ల జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.తమ కళాశాలలో చదువుతున్న బి.ఏ ఎకనామిక్స్ ఆనర్స్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, యూనివర్సిటీ ర్యాంకులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.బి.ఏ ఎకనామిక్స్ ఆనర్స్ విభాగంలో ఎ.మాధవి - 9.67, సి.చందు - 9.33 , పి.చాందిని - 9.33 , బి.గౌరీ మోహన్ - 9.33, కె.సౌజన్య - 9.33, ఎన్.ప్రమీల - 9.33, కె.హారిక - 9.33, కె.శ్రీనివాసులు- 9.0, వై.శివ కిషోర్ రెడ్డి - 9.0 , ఎం.సతీష్ కుమార్ నాయక్-9.0,నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో పి.ప్రియాంక - 9.13 , జి.పవన్ - - 9.40, జి.విశ్వనాథ్ - 8.30, ఎం.పార్థసారథి - 8.40, కె.రవికుమార్ - 8.13, జి.ఈశ్వర్ - 8.8, పి.శివకుమార్ - 8.7 పాయింట్లతో ఉత్త మ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్, ఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్.ఎం.సుధీర్ రెడ్డి, బాబూరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టరు. ఎస్.సి సంజీవరెడ్డి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

శ్రీవారి ఆలయంలో ఘనంగా శ్రావణ శనివారం వేడుకలు

విశాలాంధ్ర- గాలివీడు: మండలకేంద్రం స్థానిక బ్రాహ్మణవీధిలో కొలువైవున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం తొలి శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ ఆచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామునే మూలవిరాట్ మూర్తిని తులసీదళాలతో విశేషంగా అలంకరించారు.భక్తి శ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు, నైవేద్యాలను సమర్పించారు. ఉదయం నుంచే స్వామి వారి దర్శనార్థం భక్తులు బారులుతీరారు. అర్చకులు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ శివకేశవులకు ప్రీతికరమైన మాసంలో ఆ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని నియమ నిష్ఠలతో పూజించి ఆరాధిస్తే శని బాధలు తొలగిపోతాయన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పట్ల అవలంబిస్తున్న విధానాల పైన చర్చించి ,భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు రూపొందించేందుకు సెప్టెంబర్ 1,2,3 తేదీలలో విశాఖపట్నంలో ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక హెూచిమీన్ భవన్‌లో ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత 10 ఏళ్ళు పరిపాలనలో కార్మిక వర్గం పెట్టిన ఏ ఒక్క డిమాండుని పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఆదాని, అంబానీ లకు ఊడిగం చేశారని ఆరోపించారు. ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసవేతనం 26 వేలు చెల్లించాలని, స్కిం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, ట్రాన్ పోర్ట్ కార్మికుల మెడకు ఉరితడుగా జులై 1 నుండి అమలులోకి వచ్చిన నూతన క్రిమినల్ చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అధిక ధరలు తగ్గించాలని, ఓల్డ్ పెంక్షన్ స్కిం అమలుచేయాలని, విశాఖ ఉక్కు ప్రేవేటికరణ ఆపాలని

పిలుపు నిచ్చారు. నూతనంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం పాలకపార్టీ నేతల వేధింపులు అధికమయ్యాయన్నా రు. వాటినరికట్టేందుకు స్థానికం గా మండల తాసిల్దారులకు, ఎండిఓలకు ఈనెల 12న వినతి పత్రాలు సమర్పిం చాలన్నారు.చిరుద్యోగులపై బెదిరింపులు, వేధింపులు, తొలగింపులు ప్రారంభమ య్యాయని. తక్షణం పై స్థాయిలోని అధికారపార్టీ పెద్దలు కలుగ జేసుకుని వేధింపులు ఆపేందుకు చర్యలు తీసుకోని స్థానిక పార్టీ నాయకులను కంట్రోల్ చేయాలని లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జి. వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, ఉపాధ్యక్షురాలు మంజుల, జిల్లా కార్యదర్శి కే లింగన్న, నగర కార్యదర్శి మద్దిలేటి లు పాల్గొన్నారు.

5వ జాబితాలో 206 స్టాఫ్ నర్సులు భర్తీకి రూపకల్పన

విశాలాంధ్ర -కడప : రాష్ట్ర సంచాలకులు వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ ఆదేశాలను అనుసరించి ప్రాంతీయ సంచాలకులు డా,శ్రీనివాసులు, వైద్య ఆరోగ్యశాఖ కడప వారి ఆదేశాను సారం 01/2023 నోటిఫికేషన్ నందు స్టాఫ్ నర్స్ పోస్ట్ కోసం కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుటకు ఐదవ జాబితాలో 206 పోస్టులు భర్తీ చేయుటకు మెరిట్ ఆధారంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ ఎంపిక జాబితా రూపొందించారు. ఈ జాబితాను రోజువారి కౌన్సిలింగ్ ఈనెల 13, 14, 17వ తేదీలలో రోజుకు 50 మంది చొప్పున కౌన్సిలింగ్ ప్రాంతీయ వైద్య, ఆరోగ్య సంచాలకులు కార్యాలయం, పాత రిమ్స్ కడపలో జరుగును.ఈ జాబితాను అభ్యర్థుల సమాచార నిమిత్తం కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ గుంటూరు అఫీషియల్ వెబ్ సైట్ హెచ్ఎంఎఫ్‌డబ్ల్యు డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ నందు పొందు పరచ డమైనది. కావున ఎంపిక అయిన అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీలను సారం తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌తో ఉదయం 10గంటలకు కార్యాలయానికి హాజరు కావలసినదిగా కోరడమైనది. పై ఎంపిక జాబితాలోని అభ్యర్థులు ఏవైనా ఫిర్యాదులు నిమిత్తం ప్రాంతీయ సంచాలకులు వైద్య ఆరోగ్యశాఖ కడప ఫోన్ నంబర్ 9440 290777, ఉప సంచాలకులు (పరిపాలన)లను ఈ క్రింది నంబర్‌లను సంప్రదించ గలరు 93819050378.

మంత్రిని కలిసిన తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం బృందం

విశాలాంధ్ర-రామాపురం: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ను అన్నమయ్య జిల్లా రామాపురం మండలం తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం బృందం శనివారం నెల్లూరులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం బృందం. పిచ్చిరెడ్డి. రామచంద్ర .సంజీవరెడ్డి. సుబ్రహ్మణ్యం. సుధాకర్. మనోహర్ రెడ్డి. పిడి రామచంద్రాలు కలిసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సంబంధించిన జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని. పాఠశాల నిర్వహణ నిధులను సకాలంలో వచ్చే విధంగా చూడాలని వారు మంత్రికి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యాయ సంఘం బృందం పిచ్చిరెడ్డి. రామచంద్ర. సంజీవరెడ్డి. సుబ్రహ్మణ్యం. సుధాకర్. మనోహర్ రెడ్డి. పిడి రామచంద్ర. తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో పిచ్చి కుక్క స్వైర విహారం

- 28 మందిని విచక్షణా రహితంగా కరిచిన పిచ్చి కుక్క
- వైద్యం కోసం ఆసుపత్రికి క్యూ కట్టిన బాధితులు
- బాధితులను పరామర్శించిన మండిపల్లి రాహుల్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. పట్టణంలోని పలు ప్రాంతాలలో 28 మందిని విచిక్షణ రహితంగా కరవడం జరిగింది. చిన్న పిల్లలను సైతం కరవడంతో పట్టణంలోని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్క కాటుకు గురైన బాధితులు వందపడకల ఆసుపత్రికి క్యూ కట్టారు. వైద్యం కోసం వచ్చిన బాధితులకు వైద్యులు కోటేస్వరమ్మ, బండారు కిరణ్ కుమార్, లక్ష్మి ప్రసాద్, మహేశ్వరరాజు వారి సిబ్బంది తగిన వైద్యం అందించి సదుపాయాలు కల్పించారు. అనంతరం బాధితులకు వైద్యులు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కుక్క కరిచిన వెంటనే గాయాన్ని పది నుంచి 20 నిమిషాలు కుళాయి కింద శుభ్రం చేయాలి, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రెండు రకాల ఇంజక్షన్లు వేసుకోవాలి, ఒకటి గాయం దగ్గర రెండవది చేతికి ఇంజక్షన్స్ వేయించుకోవాలి కుక్క కరిసిన మూడు రోజులకు ఏడు రోజులకు 14 రోజులకు 28 రోజులకు కచ్చితంగా ఇంజక్షన్ వేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. గాయాన్ని శుభ్రపరుస్తూ గాయం మానుతుందో లేదో గమనించి గాయం మానకుండా చీము పడుతూ ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని సూచించనలు ఇచ్చారు. ఇంకా ఆ కుక్క పట్టణంలో సంచరిస్తుండడంతో ఎక్కడ ఎవ్వరిని కరుస్తుందో అని పట్టణ ప్రజలు వణికి పోతున్నారు.

బాధితులను పరామర్శించిన రాహుల్‌రెడ్డి : కుక్క కాటుకు గురైన బాధితులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మండిపల్లి రాహుల్‌రెడ్డి పరామర్శించారు. వారికీ మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించాలని వైద్యులను కోరారు. అదే విధంగా పట్టణంలో సంచరిస్తున్న ఆ పిచ్చి కుక్కను పట్టుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టిగానే చర్యలు తీసుకొంటామని రాయచోటి పట్టణ ప్రజలకు రాహుల్ రెడ్డి భరోసానిచ్చారు.

అల్లూరి సీతారామరాజు లెజెండరీ పురస్కారానందుకున్న " గౌస్ బాషా "

విశాలాంధ్ర-పీలేరు: అల్లూరి సీతారామరాజు లెజెండరీ పురస్కారానికి స్క్రిప్ట్ రైటర్ షేక్ గౌస్ బాష అందుకున్నారు. పురస్కార ప్రధానోత్స వాన్ని నిర్వాహకురాలు, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్. సరోజనమ్మ, సింగర్, హీరోయిన్ ఫైజన్,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చేర్మెన్ కృష్ణ మనోహర్ చేతుల నుంచి శనివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన అల్లూరి సీతారామరాజు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ లెజెండరీ పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ అవార్డు రచయిత, నటన, దర్శకత్వం, సామాజిక కర్తగా, పిచ్చి డాక్టర్, విరోధి, ఆదర్శ విద్యార్థులు, గందరగోళం, విరోధి, నిరుద్యోగి,మట్టిలో మాణిక్యం,బుర్రకథలు, అడవిలో అన్నలు తొలిరోజు లాంటి కథనాలకు 27 సంవత్సరాల తరువాత ఈ అవార్డు రావడంపై గౌస్ బాషా సంతోషాన్ని వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం

అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444